

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 235 | పేజీలు - 08 | వెల - 03/- | శుక్రవారం 21-08-2026

## గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?



- లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్
- గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

2లో

## మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం



- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్
- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి

2లో



## కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్!

దక్షిణ మండల మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక సూచనలు

- అమరావతి, బెంగళూరు, చెన్నైలను కుప్పం మీదుగా అనుసంధానం
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- విభజన సమస్యలను త్వరగా తేల్చాలని కేంద్రానికి విజ్ఞప్తి

దక్షిణ భారతదేశంలోని మూడు కీలక రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులను కలుపుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. మూడు రాష్ట్రాల రాజధానులు, ప్రధాన పారిశ్రామిక కేంద్రాలైన అమరావతి, బెంగళూరు, చెన్నైలను అనుసంధానించే ఈ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టును చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తన నియోజకవర్గమైన కుప్పం మీదుగా ఈ కారిడార్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. దక్షిణ భారతదేశంలోని

మిగతా 2లో

## కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఆగ్రహం



- పార్టీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడినందుకు షోకాజ్ నోటీసు జారీ చేసిన మహేశ్ గౌడ్
- క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు చర్యలు ఉంటాయని వెల్లడి
- అందరూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచన

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణే ప్రధానమని, ఎంతటి వారైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తీసుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై కొండా సుస్మిత (మంత్రి కొండా సురేఖ కుమార్తె), కాంగ్రెస్ ఎమ్మెల్యేపై సీనియర్ నేత చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కొండా సుస్మిత వ్యవహారంలో ఆమె తల్లి, మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరామని తెలిపారు. వారు ఇచ్చే వివరణ ఆధారంగా క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు తగిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఎవరికి వారు తమకు తామే అభ్యర్థులుగా ప్రకటించుకోవడం సరికాదని చురకలంటించారు. కాంగ్రెస్‌లో సీట్ల కేటాయింపుకు స్పష్టమైన నియమావళి, ఎన్నికల కమిటీలు ఉంటాయని,

మిగతాది 2లో

## ఏడుగురు మత్స్యకారుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్

- కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి -- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- నేవీ, కోస్ట్‌గార్డ్‌కు చెందిన 7 నౌకలతో సముద్రంలో విస్తృత గాలింపు
- డోర్నియర్ విమానాలు, నేవీ హెలికాప్టర్‌తో గగనతలం నుంచి సెర్చ్
- హల్దియా, పారాదీప్ కోస్ట్‌గార్డ్ కేంద్రాలు కూడా రంగంలోకి
- అందుబాటులో ఉన్న అన్ని వనరులతో గాలింపు చర్యలు ముమ్మరం
- మత్స్యకారులను సురక్షితంగా తీసుకొచ్చే వరకు గాలింపు కొనసాగిస్తాం



అమరావతి, ఆగస్టు 20: వాడలరేవు ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు చెందిన బోటులో చేపల వేటకు వెళ్లి అదృశ్యమైన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ కోసం భారత నౌకాదళం, భారత తీర రక్షక దళం సమన్వయంతో సెర్చ్ అండ్ రెస్క్యూ (రాూ=) ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడమే లక్ష్యంగా సముద్రం,

మిగతాది 2లో



## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన వెనుక దేశవ్యతిరేక శక్తులు.

- రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలపై ధర్మపురి అర్వింద్ విమర్శలు
- రేవంత్ విదేశీ పర్యటనలన్నీ దేశంపై విద్వేషం చిమ్మే వర్గాలతోనే సాగుతున్నాయని ఆరోపణ
- కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని వ్యాఖ్య

మిగతాది 2లో

## ఉచిత పథకాల పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయన్న తెలంగాణ హైకోర్టు

- ఉచిత పథకాలకు నిధుల మళ్లింపు వల్ల అత్యవసర రంగాలపై ప్రభావం పడుతోందని వ్యాఖ్య
- నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తే ఉచితాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని వ్యాఖ్య




తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల చట్టబద్ధత, ఉచిత పథకాలకు నిధుల వినియోగంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పథకాల నిధుల విడుదలపై ఉన్న మధ్యంతర స్టేను ఎత్తివేసేందుకు జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం నిరాకరించింది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'డేంజర్ బెల్స్' మోగుతున్నాయని హెచ్చరించిన ధర్మాసనం... పరిమితి లేకుండా ఉచిత పథకాలకు

మిగతాది 2లో

## యాక్సిడెంట్ లో యువతి మృతి.. జనసేన ఎంపీ లింగమనేని రమేశ్ కుమారుడిపై కేసు

- హైదరాబాద్ యాక్సిడెంట్ కేసులో జనసేన ఎంపీ కుమారుడు
- నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో యువతి దుర్మరణం
- ఆగస్టు 16న ఇనార్బిట్ మాల్ వద్ద జరిగిన ఘటన
- ఆస్టన్ మార్టిన్ కారుతో ఢీకొట్టినట్లు గుర్తింపు
- భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు



హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం కేసులో కీలక పురోగతి లభించింది. ఈ ప్రమాదానికి కారణమైన కారును జనసేన రాజ్యసభ

మిగతాది 2లో

## నా కుమార్తె వ్యాఖ్యలతో నాకు సంబంధం లేదు: సురేఖ



- రేవంత్ రెడ్డిపై కొండా సురేఖ కూతురు సుస్మిత అనుచిత వ్యాఖ్యలు
- కొండా సురేఖకు నోటీసులు జారీ చేసిన పీసీసీ క్రమశిక్షణ కమిటీ
- కమిటీ ఎదుట హాజరై వివరణ ఇచ్చిన సురేఖ

సీఎం రేవంత్ రెడ్డి, పరకాల నియోజకవర్గంపై తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీపీసీసీ క్రమశిక్షణ

మిగతాది 2లో

# ఏడుగురు మత్స్యకారుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్

మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడమే లక్ష్యంగా సముద్రం, గగనతలం నుంచి విస్తృతంగా గాలిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 3న ఏడుగురు మత్స్యకారులతో బోటు చేపల వేటకు వెళ్లిందని, నిర్ణీత సమయానికి తిరిగి రాకపోవడంతో సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖలను అప్రమత్తం చేసి గాలింపు చర్యలు ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 17 నుంచి భారత తీర రక్షక దళానికి చెందిన ఐదు నౌకలు గాలింపు చర్యల్లో పాల్గొంటుండగా, భారత నౌకాదళం మరో రెండు నౌకలను రంగంలోకి దించడంతో ప్రస్తుతం మొత్తం ఏడు నౌకలు సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయని వెల్లడించారు. నేవీకి చెందిన ఒక నౌక విశాఖపట్నం నుంచి పారాదీప్ వైపు, మరో నౌక ఓడలరేవు వైపు గాలింపు కొనసాగిస్తున్నట్లు వివరించారు.

సముద్రంలో గాలింపుతో పాటు వైమానిక సెర్చ్ ఆపరేషన్‌ను కూడా మరింత విస్తృతం చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. విశాఖపట్నం, కోల్‌కతా, చెన్నై కేంద్రాల నుంచి డోర్నియర్ విమానాలతో సెర్చ్ సార్టీలు నిర్వహిస్తున్నామని, కోల్‌కతా నుంచి నేవీ హెలికాప్టర్‌ను కూడా గాలింపు చర్యలకు వినియోగిస్తున్నామని చెప్పారు. సముద్రంలోని సంభావ్య ప్రాంతాలను గగనతలం నుంచి జల్లెడ పడుతూ గాలింపు పరిధిని నిరంతరం విస్తరిస్తున్నట్లు పేర్కొన్నారు. హల్దియా, పారాదీప్ కోస్ట్‌గార్డ్ కేంద్రాలను కూడా గాలింపు చర్యల్లో భాగస్వామ్యం చేశామని మంత్రి తెలిపారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ సముద్ర ప్రాంతంలో విస్తృతంగా గాలిస్తున్నామని, గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

భారత నౌకాదళం, భారత తీర రక్షక దళం పరస్పర సమన్వయంతో గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయని, రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు కూడా సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా బోటు ప్రయాణించి ఉండే అవకాశమున్న సముద్ర మార్గాలు, తీర ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని గాలింపు పరిధిని మరింత విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు మత్స్యకారుల ఆచూకీకి సంబంధించి సానుకూల సమాచారం అందకపోయినా ఏ దశలోనూ ప్రయత్నాలను ఆపడం లేదు. ఏడు నౌకలతో పాటు డోర్నియర్ విమానాలు, నేవీ హెలికాప్టర్‌తో విస్తృతంగా గాలిస్తున్నాం. నేవీ, కోస్ట్‌గార్డ్, మత్స్యశాఖ మధ్య నిరంతర సమన్వయం కొనసాగుతోంది. ఒక్క అవకాశం కూడా వదలకుండా మన మత్స్యకారులను గుర్తించి సురక్షితంగా తీసుకురావడానికి సాధ్యమైన ప్రతి చర్య చేపడుతున్నాం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఏడుగురు మత్స్యకారుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మంత్రి కోరారు. వారి కుటుంబాల ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకుంటోంది. మన మత్స్యకారులు క్షేమంగా తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. వారిని గుర్తించి సురక్షితంగా తీసుకొచ్చే వరకు గాలింపు చర్యలు నిరంతరాయంగా కొనసాగిస్తాం అని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు.

# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షల్లో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

# కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్!

ముఖ్యంగా తన నియోజకవర్గమైన కుప్పం మీదుగా ఈ కారిడార్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. గురువారం మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ మండల మండలి సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మూడు నగరాలు ఇప్పటికే పారిశ్రామికంగా, సాంకేతికంగా గణనీయమైన అభివృద్ధి సాధించాయని, వాటి మధ్య హై-స్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేస్తే రవాణా వ్యవస్థ బలోపేతమై ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని, ఇది దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.



ఇదే సమావేశంలో, దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చంద్రబాబు మరో ముఖ్యమైన సూచన చేశారు. దక్షిణాదిలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం వంటి వాటిని.. ఉత్తర భారతదేశంలోని వారణాసి, అయోధ్య, చార్‌ధామ్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థ యాత్ర సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది దేశ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను 30-35 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలన్న జాతీయ లక్ష్యంలో దక్షిణాది రాష్ట్రాలు ప్రధాన భూమిక పోషిస్తాయని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో దక్షిణాది ఐదు రాష్ట్రాల వాటా 31 శాతంగా ఉందని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్లు, తమిళనాడు 2.6 ట్రిలియన్ డాలర్లు, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా ఎదిగే లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని, తద్వారా దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని ఆయన వివరించారు. ఈ లక్ష్యాల సాధనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు.

# మన మధ్య బలమైన సహకారం అవసరం: సీఎం విజయ్

డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

**ఆర్థిక కూటమిగా ఎదగాలి**

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు.

డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**సముద్ర తీరంతో అభివృద్ధి**

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు.



ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

**నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి**

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

## ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం..

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించిన ధర్మాసనం... పరిమితి లేకుండా ఉచిత పథకాలకు నిధులు మళ్లించడం వల్ల ఇతర అత్యవసర రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వ్యాఖ్యానించింది. నీటిపారుదల, ఇతర ప్రాజెక్టుల కోసం నిర్బంధంగా భూములిచ్చిన బాధితులకు ఏళ్లకు ఏళ్లు పరిహారం చెల్లించకుండా బకాయిలు పెట్టడంపై కోర్టు నిలదీసింది. భూబాధితులకు పరిహారం ఇవ్వడం ప్రభుత్వ చట్టబద్ధమైన బాధ్యత కాదా? అని ప్రశ్నించింది. అలాగే, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి చెల్లించలేక పోవడంతో వారు న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాధనాన్ని ఈ విధంగా వాడటానికి బదులు భూబాధితులకు సకాలంలో పరిహారం ఇచ్చి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే అసలు ఇటువంటి పథకాల అవసరమే ప్రజలకు ఉండదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల బాట పట్టించి, ఆ ఆదాయంతో సంక్షేమం చేపట్టవచ్చని సూచిస్తూ, సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన వెనుక దేశవ్యతిరేక శక్తులు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనల లక్ష్యంగా నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కార్పొరేట్ పెట్టుబడుల సేకరణ పేరుతో రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న విదేశీ పర్యటనలన్నీ భారత్‌పై విద్వేషం చిమ్మే వర్గాలతోనే సాగుతోందని ఆయన ఆరోపించారు. జార్జ్ సోరోస్ వంటి భారత్ వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తులు, సంస్థల నిధులతో నడిచే వేదికల వద్దకే సీఎం వెళుతున్నారని విమర్శించారు. దేశవ్యతిరేక ఐడియాలజీ ఉన్న సంస్థలను కలవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. అలాగే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను హెచ్చరిస్తూ... గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో రాజకీయ నాయకుల మాటలు విని పలువురు అధికారులు చివరకు జైలుపాలు కావాల్సి వచ్చిందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి వల్ల అధికారులకు ఎటువంటి రక్షణ ఉండదని, భవిష్యత్తులో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. వచ్చే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## నా కుమార్తె వ్యాఖ్యలతో నాకు సంబంధం లేదు: సురేఖ

(మొదటి పేజీ తరువాయి)

పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ జారీ చేసిన నోటీసులకు స్పందిస్తూ, హైదరాబాద్‌లోని కమిటీ ఎదుట హాజరై ఈ మేరకు తన వివరణను సమర్పించారు. తన కుమార్తె అయినంత మాత్రాన ఆమె వ్యక్తం చేసిన రాజకీయ, వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరిని బాధ్యులను చేయడం సముచితం కాదని, అది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఈ సందర్భంగా సురేఖ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, పీసీసీ నాయకత్వం, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణమైన గౌరవం, విశ్వాసం ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తన ప్రమేయం ఏమాత్రం లేదని... ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసును ఉపసంహరించుకోవాలని కమిటీకి విజ్ఞప్తి చేశారు.

## యాక్సిడెంట్ లో యువతి మృతి.. జనసేన ఎంపీ లింగమనేని రమేశ్ కుమారుడిపై కేసు

(మొదటి పేజీ తరువాయి)

కీలక పురోగతి లభించింది. ఈ ప్రమాదానికి కారణమైన కారును జనసేన రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్ కుమారుడు లింగమనేని సంజూష్ నడిపినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అతడిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. గత నెల ఆగస్టు 16వ తేదీ రాత్రి ఇనార్బిట్ మాల్ ఎదురుగా రోడ్డు దాటుతున్న భారతి ముఖి (26) అనే యువతిని అతివేగంగా వచ్చిన ఆస్టన్ మార్టిన్ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మృతురాలు ఓ లైఫ్‌స్టైల్ స్టోర్‌లో సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తోంది. కాగా, ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్, వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ (టీజీ-09-జీ-0666) ఆధారంగా లోతైన దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా, ప్రమాద సమయంలో కారును సంజూష్ నడుపుతున్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి మరణానికి కారణమైనందుకు అతడిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతోంది.

## కొండా సుస్మిత, చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మహేశ్ గౌడ్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)



ఎన్నికల కమిటీలు ఉంటాయని, అందరూ పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. 22ఏ భూముల వ్యవహారంలో కింది స్థాయిలో జరిగిన పొరపాటుపై ప్రతిపక్షాలు కావాలనే బురద జల్లుతున్నాయని మండిపడ్డారు. ఈ విషయం తమ ప్రభుత్వం దృష్టికి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'..

వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు. "1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేస్తా

**పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా: రామిడి స్వప్న విజయ్ రెడ్డి**






పల్లె వెలుగు దినపత్రిక కీసర: కీసర డివిజన్ పరిధిలోని కీసర చౌరస్తాలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కీసర కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్--1 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రామిడి స్వప్న విజయ్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాజీవ్ గాంధీ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజా సేవకు అంకితమవుతానని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని, కీసర డివిజన్ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరంతరం ప్రజల మధ్య ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# మంత్లీ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24ఇ7 నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు మంత్లీ తనిఖీల్లో భాగంగా నంద్యాల జిల్లా మార్కెట్ యార్డ్ టెక్ గోడౌన్ నందు భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాలు, సీలింగ్, ఫైర్ సేఫ్టీ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. అనంతరం ఈవీఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ రాము నాయక్, ఆర్ డి ఓ విశ్వనాథన్, ఎలక్షన్ డి టి మనోహర్, నంద్యాల తాసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనముగా రాజీవ్ గాంధీ

# 82వ జయంతి వేడుకలు .

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక నూనెపల్లె కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో ఘనముగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు నిర్వహించి రాజీవ్



గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసినప్పుడు మనము ఈరోజు ఫోన్లో మాట్లాడుకుంటున్నాము అంటే ఆయన తెచ్చిన టెక్నాలజీ అని తెలిపారు . సర్పంచులకు చెక్కు పవర్ ని ఇచ్చింది కూడా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని అన్నారు. మౌలిక సదుపాయాలు, పెద్ద పెద్ద ప్రాజెక్టులు అలాగే బ్యాంకులో రుణాలు ఇప్పించారు. అలాగే రాజీవ్ గాంధీ కుమారుడైన రాహుల్ గాంధీ 2029లో కాంగ్రెస్ పార్టీ ఏర్పడితే ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా కల్పిస్తానని చెప్పారు..2029 లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య, మాజీ అధికార ప్రతినిధి ఉకోటు వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు పబ్బతి అబ్రహం, ఆనంద రావు, పుష్ప రాజు, ఇంచార్జి చాకలి పుల్లయ్య, నరసింహులు, నాగరాజు మొదలగు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# తెల్లవారుజామున కీసరలో సిలిండర్ లీకేజీతో హోటల్‌లో అగ్ని ప్రమాదం

**ఒక్కసారిగా పెద్ద శబ్దంతో చెలరేగిన మంటలు.. వాహనదారులు, స్థానికులు భయాందోళన**
**పోలీసులు, షోరూం సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం**



కీసర, ఆగస్టు 20: కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని కీసర--ఈసీఐఎల్ ప్రధాన రహదారిపై ఉన్న సరవన్ సుప్రభాత్ హోటల్‌లో గురువారం తెల్లవారుజామున సిలిండర్ లీకేజీ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. జేసీ ఆటోమొబైల్స్ (హీరో) షోరూం ఎదురుగా ఉన్న హోటల్‌లో గ్యాస్ సిలిండర్ లీకేజీ కావడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి మంటలు చెలరేగాయి. దీంతో సమీపంలోని వాహనదారులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే కీసర సీఐ ఆంజనేయులు పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి సంఘటనా స్థలానికి పంపించారు. పోలీసులు అక్కడికి చేరుకుని చుట్టుపక్కల ప్రజలను అప్రమత్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లతో మంటల అదుపు**

హోటల్‌కు ఎదురుగా ఉన్న జేసీ ఆటోమొబైల్స్ (హీరో) షోరూంలో అత్యవసర పరిస్థితుల కోసం అందుబాటులో ఉంచిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల సహాయంతో పోలీసులు, షోరూం సిబ్బంది, స్థానికులు తొలుత మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం నీటిని ఉపయోగించి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. కొద్దిసేపటికే అగ్నిమాపక శకటం (ఫైర్ ఇంజన్) కూడా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించింది. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు నిర్ధారించుకుంది.

**ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి: సీఐ ఆంజనేయులు**

ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. హోటళ్లు, వ్యాపార సముదాయాల నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సిలిండర్లు, గ్యాస్ పైప్‌లైన్లు, ఇతర పరికరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచడంతో పాటు, వాటి వినియోగంపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసులు, షోరూం సిబ్బంది, స్థానికులు తక్షణమే స్పందించడంతో మంటలు త్వరగా అదుపులోకి వచ్చి పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గ్యాస్ లీకేజీకి గల కారణాలు, ఆస్తి నష్టం తదితర వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# నోటీసుల పంపిణీ పెండింగ్


# దరఖాస్తుల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- **ఓటర్ల కు సౌలభ్యం కల్పించేందుకు పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి.**
- **జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల పంపిణీ విచారణ,ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, క్లెయిమ్ ల పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి ఈ ఓ) వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నోటీసుల పంపిణీ విచారణ క్లెయిమ్ లు మరియు అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఫారం 6,7,8 ద్వారా వచ్చిన క్లెయిమ్స్ అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తిగా పరిష్కరించాలన్నారు. ఎక్కువ పెండింగ్ ఉన్న నియోజకవర్గాలు పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నోటీసుల జనరేటర్ పంపిణీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి మ్యాపింగ్ కానీ ఓటర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జూలై 1 వ తేదీ నాటికి 18 ఏళ్లు పూర్తయిన యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు కళాశాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఆగస్టు 22, 23, 29 మరియు 30 తేదీలలో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించాలని తెలిపారు. బి ఎల్ ఓ కి సంబంధించి శ్రీశైలం నియోజకవర్గంలో






కాల్స్ కు బుక్ చేసుకున్న ఓటర్ల అభ్యంతరాలు నిర్ణీత సమయంలోపు స్పందించి పరిష్కరించాలన్నారు. ఎన్ జి ఎస్ పి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.

కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఎఫ్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి దశను గడువు లోపు పూర్తి చేస్తామని తెలిపారు.నోటీసుల పంపిణీ పెండింగ్ ఉందని గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఫారం 6 సంబంధించి దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చినప్పటికీ ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు. బి ఎల్ ఓ ల కు సంబంధించిన 9 కాల్స్ పెండింగ్లో ఉండగా వాటిల్లో రెండు 48 గంటలు దాటాయనీ వాటిని కూడా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్ జి ఎస్ పి ఫిర్యాదులు పెండింగ్లో లేవని తెలిపారు. 80283 నోటీసులు జనరేట్ చేయడం జరిగిందన్నారు. మిగిలిన నోటీసుల ప్రక్రియను వేగవంతం చేస్తామన్నారు. శ్రీశైలం నియోజకవర్గం నోటీసుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రక్రియ సజావుగా జరగాలని సిఈఓ సూచించగా అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ రాము నాయక్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీవై రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఎస్పీవై రెడ్డి



ఆగ్రో ఇండస్ట్రీలో పరిశ్రమ కార్యకలాపాలు, ఉత్పత్తి ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా గురువారం పరిశీలించారు. రెవెన్యూ, ఎక్సైజ్, పరిశ్రమలు, కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్, లేబర్ తదితర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్, పరిశ్రమలో పాటిస్తున్న భద్రతా ప్రమాణాలు, గ్రీనరీ, పరిశ్రమ నుంచి వెలువడే బై-ప్రొడక్ట్స్ నిర్వహణ, బై-ప్రొడక్ట్స్ ప్రాసెసింగ్ యూనిట్ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్



సూచించారు. పరిశ్రమ కార్యకలాపాల వల్ల పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలుష్య నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

పరిశ్రమ నుంచి వెలువడే బై-ప్రొడక్ట్స్‌ను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహిస్తూ, వాటి ప్రాసెసింగ్ మరియు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరిశ్రమ పరిసరాల్లో గ్రీనరీని మరింత పెంచాలని, పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అగ్రిషోల్ ఫ్యాక్టరీ పై చర్యలు తీసుకోవాలి సిపిఐ డోన్

: 2 1 - 0 8 - 2 0 2 6 శేఖర్ వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.



ఉడుములపాడు దగ్గర ఉన్న అగ్రిషోల్ కెమికల్ ఫ్యాక్టరీ లో ప్రమాదాలకు గురైన కార్మికులకు 25 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలి, మెరుగైన వైద్యం అందించాలి ప్రమాదాలు కు, చుట్టుపక్కల గ్రామాల విషవాయువు వలన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న కెమికల్ ఫ్యాక్టరీని వెంటనే సీజ్చేయాలి,వేరేప్రాంతానికితరలించాలి. నిర్లక్ష్యం చేస్తే అడ్డుకుంటాం సిపిఐ హెచ్చరిక అగ్రి సోల్ కెమికల్ ఫ్యాక్టరీలో బుధవారం నాడు రాత్రి ప్రమాదం జరిగి ఇద్దరూ కార్మికులుప్రాణాపాయస్థితికి చేరినారని దీనికి కారణం ఫ్యాక్టరీ యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని వెంటనే ఫ్యాక్టరీని సీజ్ చేసి ప్రమాదానికి గురైన కార్మికులకు ఒక్కొక్కరికి 25 లక్షలు ఎక్స్రేసే చెల్లించి మెరుగైన వైద్యం అందించాలని ప్రమాదానికి కారణమైనటువంటి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి మోటా రాముడు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కొమ్ము ప్రభాకర్ ఏఐటియుసి డోన్ మండల అధ్యక్షులు ఎస్ పులి రామ్మోహన్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎన్ కె రామ్మోహన్ సిపిఐ పట్టణ నాయకులు వై శేఖర్ లు డిమాండ్ చేశారు.

గురువారం కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం కార్మికుల ప్రమాదం గురించి తెలుసుకున్న సిపిఐ ప్రతినిధి బృందం కెమికల్ ఫ్యాక్టరీ దగ్గరికి వెళ్లి అక్కడ విచారించి ధర్నా నిర్వహించి కార్మికులకు అండగా నిలవకపోతే జరగబోయే పరిణామాలకు యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని ె ఎ ా చ ్ ్ర రి ం చ ా ం ్ ు

ఈ సందర్భంగా పి. సుంకయ్య రాముడు వ ా ట ్ల డ ్ ు త ్ ా

ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదం చాలా అనుమానాలకు తావిస్తున్నాదని అక్కడ ఉన్నటువంటి యాజమాన్యం లిఫ్టు రిపేరీ ఉన్నా సరే ప్రమాదం జరుగుతాది అని తెలిసి కూడా కార్మికులను బెదిరించి వత్తిడి చేసి పైకి లిఫ్ట్ ఎక్కి మెటీరియల్ కిందకు తీసుకు రాకపోతే ఉద్యోగం నుండి తీసివేస్తామని హెచ్చరికతోనే వారు పైకి లిఫ్ట్ ఎక్కి ప్రమాదానికి గురయ్యారని ఎంత దారుణం ఫ్యాక్టరీలో ఉద్యోగులను కార్మికులను బానిసల్లాగా చూడడం ఎంత నియంతృత్వ పోకడలు ఎంత బాధ్యతారాహిత్యంగా యాజమాన్య వైఖరి ఉన్నదో అర్థమవుతుంది అని వారు ఆగ్రహించారు. ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన కార్మికులను రహస్యంగా గుట్టుచప్పుడు కాకుండా కర్నూల్ ఎక్కడో హాస్పటల్లో వైద్యం అందిస్తున్నట్లు సమాచారం ఎందుకు అలా రహస్యంగా గుట్టు చప్పుడు కాకుండా కార్మికులను నిర్బంధించి వైద్యం చేయిస్తున్నారు ఇక్కడ స్థానికంగా ఆర్డిఓ జి ల ్లా క ్ ల ె క ్ట ర ్ ఎ ం ద ు క ు స్పందించడం లేదు.

ఫ్యాక్టరీ ఇన్స్పెక్షన్ అధికారులు పొల్యూషన్ అధికారులు ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఇచ్చే డబ్బులకు లొంగిపోయారని ఇది సహించరాని విషయం అన్నారు. ఇలాంటి ప్రమాదాలు చాలా జరిగాయి అలాగే చుట్టుపక్కల గ్రామ ప్రజలకు విషవాయువు వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతిని ప్రాణాలు పోతున్నాయని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళనలు నిర్వహించి అధికారులకు మొరపెట్టుకున్న గ్రామాల ప్రజలు సంతకాలు చేసి వద్దు ఈ ఫ్యాక్టరీ ఇక్కడ అని చెప్పిన అధికారులు పాలకులు నిర్లక్ష్యంగా ఉండడానికి కారణం ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చేటువంటి డబ్బులు కక్కృతి పడడమే అని వారు అన్నారు ఇప్పటికైనా స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యే సూర్య ప్రకాశ్ రెడ్డి ఆర్డీవో జిల్లా కలెక్టర్ స్పందించి ప్రమాదానికి కారణమైన ఫ్యాక్టరీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి ఫ్యాక్టరీని సీజ్ చేసి ప్రమాదానికి గురైన కార్మికులకు ఒక్కొక్కరికి 25 లక్షల చొప్పున ఎక్స్రేసియా ఇప్పించి కెమికల్ ఫ్యాక్టరీని ఎక్కడైనా గ్రామాలకు దూరంగా అటవీ ప్రాంతాల సైడు తరలించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజల తరపున ప్రమాదానికి గురైన కార్మికుల తరపున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఉధృత ఆందోళనకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు

## మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో
# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాలు .



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాలలో ఈనెల 22వ తేదీన మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు మెగా యూత్ ఫోర్స్ స్టేట్ కన్వీనర్ పబ్బతి రవి,కర్నూలు ఉమ్మడి జిల్లాల కో కన్వీనర్లు నంది గళ్ళ సందీప్,బ్లడ్ అచ్చు, ఎగ్జిక్యూటివ్ నెంబర్ సింహాసనం నగేష్,నంద్యాల నియోజకవర్గ కో కన్వీనర్ సాయి జయంత్ ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో చిరంజీవి గోత్రనామాల పేర్లమీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిరంజీవి ఆయురారోగ్యాలు ఎల్లప్పుడూ బాగుండాలని, ఆయన రాబోయే సినిమాలన్నీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని వారం రోజులపాటు ఆయన జన్మదిన వారోత్సవాలు జరుపుతామని, వారోత్సవాలలో మొక్కలు నాటే కార్యక్రమం, రక్తదానం, నిరాశ్రయులకు అన్నదానం ఇలా సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెగా అభిమానులు పసుపులేటి ప్రసాద్,స్టాఫ్ అండ్ సెలెక్ట్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బీమా గడువు పొడిగింపు



మహానంది, పల్లె వెలుగు బ్యాంకుల నుంచి పంట రుణాలు తీసుకున్న వరి రైతులకు పంటల భీమా గడువు ప్రభుత్వం పొడిగించిందని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు.గురువారం ఏవో మాట్లాడుతూ..ఈ ఖరీఫ్ లో వేసిన వరి పంటకు పీఎం ఫసల్ బీమా యోజన కింద ప్రీమియం చెల్లింపు గడువును ఆగస్టు 15 నుంచి 31 వరకు పొడిగించారన్నారు. ఈ అవకాశం బ్యాంకుల్లో పంట రుణాలు పొందిన రైతులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. నాన్-లోనీ రైతులకు గడువు ముగిసిందన్నారు. రుణ రైతులు గడువులోపు ప్రీమియం చెల్లించి పంటల బీమా ప్రయోజనం పొందాలని సూచించారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-శాంతిరాం కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్రహ్మణ్యం






నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 20. (పల్లె వెలుగు ):శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్), పాణ్యం, నంద్యాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "గ్రీన్ సద్భావన -- ప్లాంటేషన్ డ్రైవ్ 2026" కార్యక్రమాన్ని సద్భావన దివస్ మరియు అక్షయ ఉర్జా దివస్ సందర్భంగా ఆగస్టు 20, 2026న కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని, మొక్కల నాటడం మరియు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన మరియు పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి విద్యార్థి మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. రామచంద్రుడు మాట్లాడుతూ, మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించవచ్చని తెలిపారు. "వన్ స్టూడెంట్ -- వన్ ట్రీ -- వన్ ఫ్యూచర్" అనే సందేశంతో ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పర్యావరణ పరిరక్షణ, హరిత వాతావరణం మరియు మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు. "ప్లాంట్ ఫర్ హార్మోనీ , గ్రో ఫర్ హ్యూమానిటీ" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యత, సామాజిక స్పృహ మరియు సేవా భావాన్ని పెంపొందించారు. అలాగే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు -- లక్ష్యం 13: క్లైమేట్ ఆక్షన్ మరియు లక్ష్యం 15: లైఫ్ ఆన్ ల్యాండ్ కు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.మొక్కలను నాటడమే కాకుండా, వాటిని నిరంతరం సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ఎస్ పిఓ జి. రామచంద్రుడు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది.ఒక మొక్క నాటుదాం -- రేపటి తరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం."

## మహానందిలో చిరు పుట్టినరోజుకు
# 101 టెంకాయలు సమర్పణ

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో అగ్ర సినీ పరిశ్రమ నాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని ముందస్తుగా 101 టెంకాయలు



సమర్పించారు. గురువారం మెగా యూత్ ఫోర్స్ శ్రీశైలం కన్వీనర్ మారెడ్డి రామయ్య, జాయింట్ కన్వీనర్ మిద్దె శివ ఆధ్వర్యంలో చిరంజీవి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..స్వామి అమ్మవార్ల ఆశీర్వాదాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. సేవాభావం అంటే ఏమిటో, ఎలా ఉంటుందో చిరంజీవి ఆంధ్రప్రదేశ్ తో పాటు పక్క రాష్ట్రాల అభిమానులకు కూడా నేర్పించారని కొనియాడారు. అటువంటి గొప్ప



మహానుభావుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెగా యూత్ ఫోర్స్ శ్రీశైలం ఎగ్జిక్యూటివ్ మెంబర్, కో కన్వీనర్ మల్లెపువ్వ మహేష్,బోడెద్దుల రమేష్, విష్ణువర్ధన్ గౌడ్, పగడాల విజయుడు, శివ నాగిరెడ్డి, గద్దల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారంకర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చెయ్యాలి

**☛బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామి రెడ్డి**

**☛ఆళ్లగడ్డలో న్యాయవాదుల నిరసన.**

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 20 పల్లె వెలుగు కర్నూలు నగరంలో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ లో గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ.. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో గత ప్రభుత్వం హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా హైకోర్టు బెంచి ఏర్పాటుపై నిర్లక్ష్యం వహిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయకపోతే న్యాయవాదుల సత్తా చూపిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు బార అసోసియేషన్ సెక్రటరీ గోపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు బి నీలకంఠేశ్వరం, పి సూర్యనారాయణ రెడ్డి , జనార్ధన్, వెంకటరమణ, మురళీధర్ బాబు, తిమ్మయ్య, మాదం రవి, జాయింట్ సెక్రటరీ షాహిన, ట్రెజరర్ శ్రావణి, దాదా పీర్ , జాయింట్ సెక్రటరీ వెంకటయ్య, బాబా ఫక్రుద్దీన్, గోడిగనూరు శేఖర్, తొమ్మంద్రు వినోద్ కుమార్, డిసి విజయ్, చాణక్య శ్రీనివాసులు , ఎన్ మురళీమోహన్, హరి తదితరులు పాల్గొన్నారు న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ.. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో గత ప్రభుత్వం హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా హైకోర్టు బెంచి ఏర్పాటుపై నిర్లక్ష్యం వహిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయకపోతే న్యాయవాదుల సత్తా చూపిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు బార అసోసియేషన్ సెక్రటరీ గోపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు బి నీలకంఠేశ్వరం, పి సూర్యనారాయణ రెడ్డి , జనార్ధన్, వెంకటరమణ, మురళీధర్ బాబు, తిమ్మయ్య, మాదం రవి, జాయింట్ సెక్రటరీ షాహిన, ట్రెజరర్ శ్రావణి, దాదా పీర్ , జాయింట్ సెక్రటరీ వెంకటయ్య, శ్రీనివాసులు , ఎన్ మురళీమోహన్, హరి




బాబా ఫక్రుద్దీన్, గోడిగనూరు శేఖర్, తొమ్మంద్రు వినోద్ కుమార్, డిసి విజయ్, చాణక్య తదితరులు పాల్గొన్నారు

---------------------------------------

## మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా క్రిష్టిపాడు చంద్ర ఎంపిక



పల్లె వెలుగు -ప్యాపిలి ఆర్ ఎస్ రంగాపురం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డు) సభ్యుడిగా ప్యాపిలి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు క్రిష్టిపాడు చంద్ర ఎంపికయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ శాఖ గురువారం అధికారికంగా జీవో (+.ా. ా.చీశీ. 1482) విడుదల చేసింది. చంద్ర మాట్లాడుతూ ఆలయ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మెరుగైన వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తన ఎంపికకు సహకరించిన పవన్ కళ్యాణ్ కు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ లకు ప్రజాప్రతినిధులకు, దేవాదాయ శాఖ అధికారులక నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు చంద్ర ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ఎంపిక కావడం పట్ల స్థానిక నాయకులు, గ్రామస్తులు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## చెత్త కుప్పలు లేని నగరాన్ని నిర్మిద్దాం

- కర్నూలు నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు
- 36 జీవీపీలకు సరికొత్త రూపాంతరం
- 50 జీవీపీల వద్ద సీసీ కెమెరాలతో నిఘా

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ (జీవీపీ) లేని పరిశుభ్రమైన



నగరంగా కర్నూలును తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. గురువారం విద్యానగర్, గాంధీనగర్, రోజా స్ట్రీట్, వెంకటరమణ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి వాటిని సుందరంగా తీర్చిదిద్దే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నగర పరిధిలో 135 జీవీపీలను గుర్తించగా, ఇప్పటికే 36 జీవీపీలను శుభ్రపరిచి గ్రీనరీ, మొక్కలు, బెంచీలు ఏర్పాటు చేసి సరికొత్త రూపాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, జీవీపీలు తిరిగి చెత్త కుప్పలుగా మారకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మిగిలిన జీవీపీల్లో దశలవారీగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిపై నిఘా ఉంచి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 50 జీవీపీల వద్ద సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకే ఇవ్వాలని సూచించారు. జీవీపీలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు తప్పనిసరిగా భాగస్వాములు కావాలని కోరారు. నగరంలో సుమారు 1,55,914 గృహాలు ఉండగా, ఇంటింటి చెత్త సేకరణ కోసం 1,194 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు అందుబాటులో ఉన్నారని, పారిశుద్ధ్య పనుల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, అనిల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరగాలి.. ఏపీ రైతు సంఘం



కొలిమిగుండ్ల ఆగష్టు 20 కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయునిపేట గ్రామంలో విద్యుత్ ఐ పవర్ లైన్ కు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇచ్చే విషయంలో రైతులకు అన్యాయం జరుగుతుందని ఇందుకు రైతుల పక్షాన పోరడేందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రైతులతో జనరల్ బాడీ సమావేశం ఎం సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి గారు, నంద్యాల జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు రామచంద్రుడు, రాజశేఖర్ గారు మరియు సిఐటియు జిల్లా నాయకులు బాలవెంకట్, రైతు సంఘం జిల్లా నాయకులు సుబ్బరాయుడు, సురేష్,ప్రసాద్ మరియు బాధిత రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోర్లు ఏర్పాటు చేసుకుంటున్న రైతులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 20 : కర్నూలు కడప కాలవతో పాటు, తెలుగు గంగ





కాలువకు నీళ్లు రావని రైతులు ఆశలు వదులుకుంటున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా తేల్చి చెప్పడంతో కొందరు రైతులు ప్రత్యామ్నాయ చర్యలకు పూనుకుంటున్నారు. ఖరీఫ్ సీజన్లో వరి సాగు చేయలేకపోతే అటు అన్నదాతలకు, ఇటు ప్రజలకు అన్నం మెతుకులు కరువయ్యే పరిస్థితిలు కూడా నెలకొంటాయని గుర్తించిన రైతులు సాగునీటి కోసం చర్యలు చేపడుతూ ఉన్నారు. బోరుబావుల కింద, వాగుల కింద రైతులు ఇప్పటికే వందలాది ఎకరాల్లో వరిని సాగు చేశారు. మొదట్లో బోర్ల ద్వారా ఆశించిన రీతిలో నీళ్లు వచ్చినప్పటికీ, తర్వాత భూగర్భ జలాలు ఇంకిపోవడంతో రైతాంగం ఆందోళనకు గురైంది. జూలైలో అడప దడపాగా కురిసిన వర్షాల కారణంగా కొంతమేరకు భూమిలో భూగర్భ జలాలు పెరిగిపోవడంతో రైతులు ఆనందపడ్డారు. ప్రస్తుతం వర్షాలు ఆగిపోవడంతో పొలాలను నీటితో తడుపుకునేందుకు, రైతులు అవస్థలు పడుతూ ఉన్నారు. ఈ కారణంగా తమ పొలాల్లో అదనంగా బోర్లు వేసుకునేందుకు రైతులు సంసిద్ధులవుతున్నారు. సంత జూటూరు గ్రామంలో ఇప్పటికే కొందరు రైతులు పొలాల్లో బోర్లను వేసుకొని పనిలో పడుతున్నారు. బోర్లను వేసుకుని విషయంలో గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి అనే రైతును కదిలిస్తే బోర్ల ఏర్పాటు విషయాలను గురించి వివరించారు. బోర్ వేసేందుకు 40 వేల రూపాయలు దాకా ఖర్చు వచ్చిందని తెలిపారు. 120 అడుగుల లోతు మేరకు బోర్ వేసినందుకు నీళ్లు పడ్డాయని తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 250 అడుగుల వరకు బోరు వేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రెండు ఇంచుల మేరకు నీళ్లు వస్తున్నాయని, దీనికి మోటారు ఏర్పాటు చేసేందుకు మరో 75000 దాకా ఖర్చు అయిందని తెలిపారు. బోరు వేయడం వల్ల తనకున్న ఆరు ఎకరాల పొలంలో వరి సాగు చేసుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. నీటి సౌకర్యం బాగా ఉన్నందువల్ల రెండు కార్లు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మహేశ్వర్ రెడ్డి బోరు వేసుకున్న పరిస్థితిని గుర్తించి మరి కొంతమంది రైతులు బోర్లను ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

# మైనర్లకు బైక్‌లిస్తే తాటతీస్తాం: ట్రాఫిక్ పోలీసుల కొరడా

- చైతన్య కళాశాల వద్ద స్పెషల్ డ్రైవ్: 20 హై-పవర్ బైక్‌లు సీజ్.. భారీ జరిమానాలు
- తల్లిదండ్రులను పిలిపించి వార్నింగ్ కౌన్సిలింగ్
- ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో రంగంలోకి దిగిన ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మైనర్ డ్రైవింగ్‌తో రోడ్లపై అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కఠిన ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు నుండి మౌర్య ఇన్ మధ్య గల చైతన్య కళాశాల పరిసరాల్లో మైనర్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం మోపారు.

కళాశాల ముసుగులో నిబంధనలు గాలికొదిలేసి, అతివేగంతో రోడ్లపై హల్‌చల్ చేస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థులపై ప్రత్యేక నిఘా పెట్టి తనిఖీలు చేపట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో మైనర్లు నడుపుతున్న 20 ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీటిలో భారీ ఇంజిన్ సామర్థ్యం (హై-సీసీ) కలిగిన ఖరీదైన స్పోర్ట్స్ బైక్‌లు ఉండటం పోలీసులను సైతం విస్మయానికి గురిచేసింది. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై మోటారు వాహనాల







చట్టం ప్రకారం భారీ జరిమానాలు విధించారు.

పిల్లల చేతికి బైక్‌లిస్తే కేసులు తప్పవు: ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ వార్నింగ్ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులను వెంటనే పోలీస్ స్టేషన్‌కు రప్పించి తీవ్రస్థాయిలో మందలించారు. పిల్లల విలాసాల కోసం ఖరీదైన బైక్‌లు కొనిచ్చి రోడ్లపైకి పంపడం వారి ప్రాణాలకే కాకుండా, తోటి వాహనదారుల ప్రాణాలకు కూడా పెను ముప్పని ఘాటుగా హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపేందుకు కూడా వెనుకాడబోమని, వాహన రిజిస్ట్రేషన్లు కూడా రద్దు చేయిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, మరోసారి మైనర్లు రోడ్లపై కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ తేల్చిచెప్పారు.

### కూటమి రెండేళ్ల పాలన విజయవంతం

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కల్లూరు మండలం 37వ వార్డులో ఘనంగా ఇంటింటి ప్రచారం**
**విశేష ప్రజాదరణ పొందిన కమ్మరి పార్వతమ్మ 'డోర్ టు డోర్' కార్యక్రమం**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా కల్లూరు మండల పరిధిలోని 37వ వార్డులో విస్తృతంగా 'డోర్ టు డోర్' ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. 37వ వార్డు పరిధిలోని రాములవారి గుడి లైన్, ఇందిరా గాంధీ బీడీ వర్కర్స్ కాలనీలోని 83, 84, 85, 86, 87 బూత్ ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ తిరిగారు. గత రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది.

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: కమ్మరి పార్వతమ్మ**


ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ పారదర్శకంగా చేరుతున్నాయని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇన్‌ఛార్జ్ సుతారు రాఘవేంద్ర, క్లస్టర్ కో-కన్వీనర్ కాసాని మహేష్ గౌడ్, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్ (గిడ్డయ్య), యూనిట్ ఇన్‌ఛార్జ్ ఖాదర్ వలి, బూత్ ఇన్‌ఛార్జ్‌లు బాలకృష్ణ, సుబ్బరాయుడు, గడ్డం వెంకటేష్, అనిల్, అన్వర్ బుజ్జి, టీడీపీ కార్యకర్త బసన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఆర్టీసీ బస్సులో పల్లి చన్న వ్యాపారికి ఫ్రీ.

## ప్రశ్నిస్తే పల్లి చన్న వ్యాపారికి టికెట్. లేకుంటే ఫ్రీ ఫ్రీ ఫ్రీ ఫ్రీ ఫ్రీ.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రతి ఆర్టీసీ బస్సులో పల్లి చన్న వ్యాపారి ఫ్రీగా బస్సులో ప్రయాణం చేస్తున్నట్లు పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. బస్సులో ప్రయాణికులు ప్రశ్నిస్తేనే కండక్టర్లు పల్లి చన్న వ్యాపారికి టికెట్ తీసుకుంటున్నారని లేకుంటే ఫ్రీ ఫ్రీ ఫ్రీ ఫ్రీ ఫ్రీ గా ప్రతి ఆర్టీసీ బస్సులో బస్టాండ్ నుండి బొమ్మల సత్రం, నూనెపల్లె, ఆటోనగర్, సంజీవనగర్ గేట్, ఆత్మకూర్ బస్టాండ్, చెరువు కట్ట వరకు ఆర్టీసీ బస్సులో ఫ్రీగా ప్రయాణం చేస్తున్నట్లు పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. పల్లి చన్న వ్యాపారి ఆర్టీసీ బస్టాండ్ నుండి చేరవలసిన ప్రదేశాలకు చేరి మళ్లీ అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో కూడా ఆర్టీసీ బస్సులలోనే మళ్లీ బస్టాండ్ కు చేరుకుంటున్నాడని విమర్శలు వస్తున్నాయి. ఆర్టీసీ బస్సులలో పల్లి చన్న వ్యాపారి కండక్టర్లు ఎందుకు టికెట్లు తీసుకోవడం లేదు అంటే పల్లి చన్న వ్యాపారి ఎక్కిన బస్సులో డ్రైవర్ కు, కండక్టర్ కు పల్లీలు ఇచ్చి ఫ్రీగా ప్రయాణం చేస్తున్నాడని విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే 16వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రుద్రవరం నుండి ఆర్టీసీ బస్టాండ్ కు వస్తున్న ఆర్టీసీ బస్సు






నంబర్ ఏపీ 39 యూజె 6698 బస్సులో గాంధీనగర్ వద్ద పల్లి చన్న వ్యాపారి ఆర్టీసీ బస్సు ఎక్కడ జరిగింది. ఎక్కిన పల్లి చన్న వ్యాపారి బస్సులో ప్రయాణికులకు కాస్త గడబిడి చేసి ఫ్రీగా ప్రయాణం చేస్తుండడంతో ప్రయాణికులు బస్సులో ఉన్న కండక్టర్ వెంకటేశ్వర్లును ప్రశ్నించగా కండక్టర్ పల్లి చన్న వ్యాపారికి టికెట్టు కొట్టడం జరిగిందని, ప్రయాణికులు వాపోతున్నారు. ఈ పల్లి చన్న వ్యాపారి ఒక్కరోజు కాదు రెండు రోజులు కాదు నెల కాదు సంవత్సరం కాదు కొన్ని సంవత్సరాల నుండి ఆర్టీసీ బస్సులో పల్లి చన్న అమ్ముకుంటూ ఉచిత ప్రయాణం చేస్తున్నాడని పలువురు ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. పల్లి చన్న వ్యాపారి బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు ప్రయాణికులతో ఘర్షణకు దిగిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయని ప్రయాణికులు విమర్శించుకుంటున్నారు. పల్లి చన్న వ్యాపారి ప్రతి బస్సులో కండక్టర్లు టికెట్స్ తీసుకోకుండా ప్రయాణం చేపించడం ఎంతవరకు సబబు అని ఆర్టీసీ తనిఖీ చేసే అధికారులు నిర్లక్ష్యం వల్లనే కండక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు పల్లి చన్న వ్యాపారికి ఫ్రీగా బస్సులో ప్రయాణం చేయిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనా జిల్లా అధికారుల స్పందించి పల్లి చన్న వ్యాపారి ఫ్రీగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయిస్తున్న కండక్టర్లపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

---

# రైతులకు తాగు సాగు నీటి పోరాటం కోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం..

- తెలంగాణ నీటి దోపిడీని చంద్రబాబు అడ్డుకోలేకున్నారు..
- ఓటుకు నోటు కేసు లో దొరికి చంద్రబాబు అమరావతికి మకాం మార్చారు.
- శ్రీశైలం నుండి నీటిని విడుదల చేసి రాయలసీమ రైతాంగాన్ని ఆదుకోవాలి: మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి విజ్ఞప్తి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వర్షాభావ పరిస్థితుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాయలసీమ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవడానికి శ్రీశైలం ప్రాజెక్ట్ నుండి వెలుగోడు, గోరుకల్లు, అవుకు మరియు మైలవరం రిజర్వాయర్లకు వెంటనే నీటిని విడుదల చేయాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల రైతులతో నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. తాగునీరు, సాగునీరు అందించేందుకు చేపట్టిన కార్యాచరణ ప్రణాళికపై రైతుల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు.







అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడిన ముఖ్య అంశాలు:

శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 857 అడుగుల మేర నీటి నిల్వలు ఉండి, 110 టీఎంసీల నీటితో ప్రాజెక్టు నిండుగా ఉన్నప్పటికీ దిగువకు నీరు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. మునుపెన్నడూ లేని విధంగా రైతులు నీటికై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కనీసం ఆరుతడి పంటలను కాపాడుకోవడానికి, పశువుల తాగునీటి అవసరాలు తీర్చడానికైనా ప్రభుత్వం చొరవ చూపడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం ఎడమ గట్టు నుంచి రోజుకు 4 టీఎంసీల నీటిని తరలిస్తూ, దాదాపు 15 ప్రాజెక్టులకు నీటిని ఇస్తున్నా ఏపీ ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ సీఎంతో చేసుకున్న చీకటి ఒప్పందం వల్లే రాయలసీమకు ఈ నీటి కష్టాలు వచ్చాయని విమర్శించారు. ప్రధానంగా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడ్డారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, శ్రీశైలం నుండి దిగువ రిజర్వాయర్లకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన పలువురు రైతు నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


## పద్మావతి నగర్ పార్క్ కు సిమెంట్ బెంచ్ లు వితరణ




నంద్యాల (ప్రతినిధి. ఆగస్ట్ 20. (పల్లె వెలుగు ): నంద్యాల పద్మావతి నగర్ పార్క్ నందు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి సహకారంతో 20 వేల రూపాయల గల ఐదు సిమెంట్ బెంచ్ లను వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సుధా ప్రసాద్ రెడ్డి పి డి జె లు కల్లూరి. రామలింగారెడ్డి శ్రీరామ్మూర్తి అసిస్టెంట్ గవర్నర్ దండే దస్తగిరి డాక్టరు విజయ భాస్కర్ రెడ్డి మాలెపాటిరాజశేఖర్ సుబ్బరామయ్య లక్కా భూషణం అయ్యన్న చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటి స్వామి ఆలయానికి కొత్త ధర్మకర్తల మండలి

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఆగస్టు 20):-- నంద్యాల జిల్లా, బేతంచెర్లమండలం



ఆర్.ఎస్.రంగాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నాన్-హెరిడిటరీ ధర్మకర్తల మండలిని నియమించింది. ఈ మేరకు రెవెన్యూ (దేవాదాయ) శాఖ జి.ఓ.ఆర్.టీ.1482 ను 20-08-2026 న జారీ చేసింది. కొత్త బోర్డులో 12 మంది సభ్యులు, 1 ఎక్స్-అఫీషియో సభ్యుడు ఉన్నారు. ఆలయ అర్చకుడు శ్రీ పూజారి మద్దిలేటి స్వామి ఎక్స్-అఫీషియో సభ్యుడిగా నియమితులయ్యారు.

బోర్డులో పున్నం యెల్ల నాగలయ్య, అప్పేచర్ల మహేష్ కుమార్, నిడిగంటి సుబ్రమణ్య శర్మ, జవ్వాజ శ్రీలక్ష్మి, మలసాని శేషపాణి, కే పి .భూపాల్ రెడ్డి తదితరులకు సభ్యులుగా చోటు దక్కింది. వీరు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు

ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ నియామకంతో ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త బోర్డు ఆలయ ఆస్తుల పరిరక్షణ, ఉత్సవాల నిర్వహణ బాధ్యతలు చేపట్టనుంది.

# 22 నుండి స్పెషల్ క్యాంపెయిన్ డే

- నియోజకవర్గ ఓటర్లు సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- 18 ఏళ్లు నిండిన పౌరులు ఓటర్లుగా నమోదు కావాలి
- కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్-- 2026 ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22, 23 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని గురువారం ఒక ప్రకటనలో కోరారు.ఈ రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, కుటుంబ సభ్యుల పేర్లు కూడా పరిశీలించుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన పౌరులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఓటరు జాబితాలో పేరు లేని వారు ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలో ఉన్న పేర్లలో తప్పులు, మార్పులు, సవరణలు ఉంటే ఫారం--8 ద్వారా, అనర్హులు, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లకు సంబంధించి ఫారం--7 ద్వారా అభ్యంతరాలు, దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నామని, ఓటర్లు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు.



# అనకాపల్లి జిల్లాకు 22న సీఎం చంద్రబాబు రాక 1200 మందితో భారీ భద్రత



అనకాపల్లి/కె.కోటపాడు, ఆగస్ట్ 20(పల్లె వెలుగు దినపత్రిక): స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 22న అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఏ.కోడూరు గ్రామంలో పర్యటించ నున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.గురువారం జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి పర్యటన ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏ.ఎస్.ఎల్) నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏ.కోడూరు ఎంపీపీ స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ హైస్కూల్ సమీపంలో 'ప్రజా వేదిక' సమావేశంలో పాల్గొంటారు. పార్టీ కార్యకర్తల సమావేశంతో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటారు.సీఎం భద్రత కోసం 1200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఇందులో 3ముగ్గురు అదనపు ఎస్పీలు,7గురు డీఎస్పీలు , 39 సీఐలు, 90 ఎస్ఐలతో పాటు ప్రత్యేక డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ బృందాలు, స్పెషల్ పార్టీలను రంగంలోకి దించారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణాలు, కాన్వాయ్ మార్గాల్లో నిరంతరం తనిఖీలు చేపట్టాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశించారు.

## బిక్కవోలు లో పట్టపగలే భారీ బంగారు ఆభరణాల చోరీ

బిక్కవోలు,ఆగస్ట్:20(పల్లె వెలుగు దినపత్రిక)అనపర్తి నియోజికవర్గ ప్రతినిధి,కర్రి దుర్గారెడ్డి:






తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజక వర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు పోలీస్‌స్టేషన్ పరిధి లో పట్టపగలే ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ తాళంచెవితో బీరువా తెరిచి సుమారు రూ.4.50 లక్షల విలువైన 180 గ్రాముల బంగారు ఆభరణాలను అపహరించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.బిక్కవోలు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడురామచంద్రరావు భార్య వల్లూరి గంగా భవాని (71) తన ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారుఆభరణాలుకనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఈ నెల 20న ఉదయం ఆభరణా లను మార్చుకునేందుకు రాజమహేంద్రవరానికి వెళ్లి బీరువా తెరిచి చూడగా, సుమారు 25 గ్రాముల బరువున్న రెండు గాజులు, సుమారు 30 గ్రాముల బరువున్న రెండు సూత్రాలతో కూడిన బంగారు గొలుసు కనిపించలేదు. అనంతరం కుమార్తెకు సమాచారం అందించి ఇంట్లో వెతకగా, ఆమె బీరువాలో ఉన్న సుమారు 60 గ్రాముల బంగారు హారం, 30 గ్రాముల రెండు గాజులు, 15 గ్రాముల చెవిపోగులు, 20 గ్రాముల చిన్న గొలుసు కూడాకనిపించలేదు.ఇంట్లోకి గుర్తుతెలియనిదుండగులు ప్రవేశించి, నకిలీ తాళంచెవితో బీరువాలు తెరిచి మొత్తం 180 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బిక్కవోలు పోలీసులు నేరం నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి ! తాసిల్దార్ రెడ్డన్న

ములకలచెరువు,ఆగస్టు 20, (పల్లె వెలుగు దినపత్రిక) ఓటుహక్కు 18 సంవత్సరాలు నిండిన



యువతి యువకులు దరఖాస్తు చేసుకోవచ్చనని ములకలచెరువు తాసిల్దార్ రెడ్డన్న తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో తాసిల్దార్ రెడ్డన్న మాట్లాడుతూ ఈ ఏడాది ఆగస్టు 30లోగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు పొందేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక అవకాశంకల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోదలచిన యువతీ యువకులకు దరఖాస్తులు సంబంధిత సచివాలయంలో బిఎల్ఓ వాళ్ళ వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు ఐకమత్యంతో పనిచేయాలి ! జిల్లా ఇన్చార్జ్ సంజీవ మాదిగ

ములకలచెరువు / తంబళ్లపల్లె, ఆగస్టు20( పల్లె వెలుగు దినపత్రిక) ఎమ్మార్పీఎస్ నూతన అనుబంధ కమిటీలు బలోపేతానికి ఐకమత్యంతో పనిచేయాలని ఎంఆర్పిఎస్ జిల్లా ఇంచార్జ్




సంజీవ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విద్యార్థి, మహిళ, ఉద్యోగ అనుబంధ సంఘాల బలోపేతానికి నూతన కమిటీల ఎంపికలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి కమిటీ ఎన్నికల్లో విద్యతోపాటు చురుగ్గా పనిచేసే యువత, మహిళలకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రతి కమిటీ సభ్యుడు భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలన్నారు. నూతన కమిటీలు ఏర్పాటు తర్వాత వచ్చే నెల 9వ తేదీన జరిగే వరంగల్ సభ కు హాజరుకావాలని అదేవిధంగా హైదరాబాదులో జరిగే మాదిగ మహా గర్జన సభకు మాదిగలు తరలిరావాలని సూచించారు. ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు మండల కమిటీ ఎన్నికలో కీలకపాత్ర పోషించాలని తంబళ్లపల్లె మండల కమిటీ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటప్ప,తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున, మండల అధ్యక్షుడు ఎద్దుల గంగాధర్, కురబలకోట ఇంచార్జ్ కుమార్, మండలంలోని గ్రామ కమిటీ ఎంఆర్పిఎస్, అనుబంధ సంఘాల నూతన కమిటీ సభ్యులు, మాదిగలు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ

ములకలచెరువు,ఆగస్టు 20 (పల్లె వెలుగు దినపత్రిక) ప్రపంచ దోమల దినోత్సవ సందర్భం గా



గురువారం ములకలచెరువు మండలం లోని ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెడికల్ ఆఫీసర్ జాహ్నవి రెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. దోమ పుట్టరాదు, దోమ కుట్టరాదు అనే నినాదంతో మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు శుభ్రం చేసుకోవడం వల్ల దోమలను నివారించవచ్చునని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి జాహ్నవి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆఫీసర్ సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీహెచ్ ఈఓ మహబూబ్ బాషా, ఖాదర్బాషా, ఇందిరా, శాంతా, ప్రీతి, ప్రసాద్, శాంతి, ఆశా కార్యకర్తలు లక్ష్మీ దేవి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

# పందలపాక జడ్పీ స్కూల్ లో 400 మంది విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన

అనపర్తిని యోజికవర్గ ప్రతినిధి ఆగస్ట్20 ,కర్రిదుర్గారెడ్డి(పల్లె వెలుగు )పందలపాక : తూర్పు గోదావరి జిల్లా పోలీసు అధికారి నరసింహ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు బిక్కవోలు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ రవిచంద్ర కుమార్ ఆధ్వర్యం లో పందలపాక ఉన్నత పాఠశాలలో గురువారం సుమారు 400 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సుమారు 200 మంది బాలురు, 200 మంది బాలికలు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా యువతతోఅనుసంధానం కార్యక్రమాన్ని నిర్వహించి, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు దెబ్బతినడంతో పాటు నేర ప్రవృత్తి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

మద్యం, మాదకద్రవ్యాల ప్రభావంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వాటి కారణంగా





కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

మహిళలు, బాలికల భద్రతకు ఉపయోగపడే శక్తి అనువర్తనం గురించి విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం ఎలా పొందాలో తెలియజేశారు. అలాగే మంచి స్పర్శ--చెడు స్పర్శ, వ్యక్తిగత భద్రత, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉంటూ, విద్యపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఎస్ఐ రవిచంద్ర కుమార్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.

------------------------------------------

# పిఠాపురం మంగరావయమ్మపేట పీహెచ్‌సీలో మందుల కొరత తీర్చాలి

పిఠాపురం, ఆగస్ట్20 (పల్లె వెలుగు దినపత్రిక): పిఠాపురం పట్టణంలోని మంగరావయమ్మపేట ప్రాంతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో అన్ని రకాల అత్యవసర మందులను వెంటనే అందుబాటులోకి తేవాలని సామాజిక కార్యకర్త వజ్రపు బాబి అధికారులను కోరారు.ఈ పీహెచ్‌సీ పరిధిలో 1వ వార్డు, 30వ వార్డులతో పాటు మొత్తం 7 సచివాలయాల ప్రజలు వైద్య సేవల కోసం ఆధారపడుతున్నారు. ప్రతిరోజూ ఇక్కడికి సుమారు 100 మందికి పైగా రోగులు వస్తుంటారు. ఎప్పటిలాగే రోగులకు ఓపీ పుస్తకాలు అందించిన వజ్రపు బాబి, అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఓపీకి వచ్చిన



పలువురు రోగులు మాట్లాడుతూ ఆసుపత్రిలో కొన్ని ముఖ్యమైన మందులు అందుబాటు లో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తెచ్చారు.పేద, సామాన్య ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించే ఈ కేంద్రంలో మందుల కొరత ఉండటం శోచనీయమని బాబి పేర్కొన్నారు.రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే స్పందించి పీహెచ్‌సీలో అవసరమైన అన్ని రకాల మందులను నిల్వ ఉంచాలని అగ్రహారం ప్రాంత ప్రజల తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు.

## రోడ్డును ఆక్రమించిన ఫంక్షన్ హాల్ యాజమాన్యం ! రాకపోకలు స్తంభించి స్థానికుల తీవ్ర అవస్థలు

**-అంబులెన్స్‌లకు సైతం దక్కని దారి...**
**జీవీఎంసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని 74వ వార్డు ప్రజల డిమాండ్**

విశాఖపట్నం జిల్లా ప్రతినిధి/గాజువాక, ఆగస్ట్ 20(పల్లె వెలుగు దినపత్రిక)గాజువాక దయాల్ నగర్ (74వ వార్డు) పరిధిలోని బీసీ రోడ్, బజాజ్ షోరూం పక్కన గల ఆదిరెడ్డి ఫంక్షన్ హాల్ యాజమాన్యం తీరుతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫంక్షన్ హాల్ పక్కనే ఉన్న ప్రభుత్వ సీసీ రోడ్డును ఫంక్షన్ హాల్ యజమాని ఆదిరెడ్డి సురేష్ పూర్తిగా తమ స్వలాభాల కోసం వినియోగిస్తూ,ప్రజారవాణాకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫంక్షన్ హాల్‌కు వచ్చే వాహనాలు, కార్లు, బొలెరోలు, బైకులు మరియు వారి సొంత వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైనే పార్క్ చేస్తున్నారు, ఫంక్షన్ హాల్ కార్యక్రమాలకు సంబంధించిన





వంటలను కూడా నిస్సిగ్గుగా రోడ్డుపైనే చేస్తుండటంతో ఆ మార్గం అంతా పూర్తిగా బ్లాక్ అవుతోంది. రోడ్డు పూర్తిగా మూసుకు పోవడంతో కనీసం అత్యవసర సమయాల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి నెలకొంది. ఈ మార్గంలో ఉన్న అనధికార పాన్ షాపుల వల్ల కూడా ట్రాఫిక్‌కు మరింత అంతరాయం కలుగుతోంది. ప్రజా రహదారిని సొంత ఆస్తిలా వాడుకుంటూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఫంక్షన్ హాల్ యాజమాన్యంపై జీవీఎంసీ ఉన్నతాధికారులు మరియు ట్రాఫిక్ విభాగం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. వెంటనే రోడ్డుపై ఉన్న వాహనాలను, పాన్ షాపులను తొలగించి, రోడ్డును సాధారణ రాకపోకలకు అనుకూలంగా మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

—.—.—.—.—.—.—.—.—.—.—

# రాజధాని లో స్థలం పేరిట రూ.1.25 కోట్ల మోసం ! నేత్ర వైద్యుడి ఆవేదన

విజయవాడ, ఆగస్ట్ 20(పల్లె వెలుగు రాజ ధాని



అమరావతిలో స్థలం ఇప్పిస్తానని చెప్పి ఓ ప్రముఖ నేత్ర వైద్యుడి వద్ద నుంచి రూ.1.25 కోట్లు వసూలు చేసి మోసానికి పాల్పడి నట్లు పత్రి శ్రీనివాస్ పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితుడు డాక్టర్ కేశవరావు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణకు చెందిన ఐ స్పెషలిస్ట్ డాక్టర్ కేశవరావుకు అమరావతిలో భూమి కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో పత్రి శ్రీనివాస్ పరిచయమయ్యాడు. తాను, తన భార్య నారాయణ కళాశాలలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్నామని, తాను దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని నమ్మబలికి స్థలం పేరిట డాక్టర్ నుంచి విడతల వారీగా రూ.1.25 కోట్లు తీసుకున్నాడు. అయితే డబ్బులు తీసుకుని దాదాపు ఏడాదిన్నర గడుస్తున్నా స్థలం రిజిస్ట్రేషన్ చేయకపోగా, ముఖం చాటేస్తూ తిప్పుకుంటు న్నాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై ప్రశ్నించేందుకు హైదరాబాద్‌ను వదిలి తాము విజయవాడ వచ్చి వీధుల వెంబడి అతని ఆచూకీ కోసం గాలించాల్సి వస్తోందని డాక్టర్ దంపతులు వాపోయారు. ఫోన్ చేసిన ప్రతిసారీ రేపు ఇస్తా మాపు ఇస్తా అంటూ కాలయాపన చేస్తున్నాడని మండిపడ్డారు. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో పలువురిని ఇదే తరహాలో మోసం చేశాడని, చివరికి సొంత అత్తమామలను కూడా వదలకుండా మోసగించాడని ఆరోపించారు. న్యాయం చేయాలని నిలదీస్తే నాకు పోలీసు శాఖ అండదండలు ఉన్నాయి, మీపైనే కేసులు పెట్టి లోపల వేయిస్తా.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.రాజధానిపై నమ్మకంతో వచ్చి తీవ్రంగా నష్ట పోయానని, తనకు న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడానికైనా వెనుకాడబోనని డాక్టర్ కేశవరావు హెచ్చరించారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా

యానాం, ఆగస్టు 20 (పల్లె వెలుగు దినపత్రిక) ద్రాక్షారామ రోడ్డులో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రహదారి విస్తరణ పనులను నిర్దేశిత గడువులోగా, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పనులు చేపట్టాలని సూచించారు. రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని రీజినల్ అడ్మినిస్ట్రేటర్ ఆదేశించారు



## కొత్తపేటలో ఘనంగా మెగా జాబ్ మేళా

**పాల్గొన్న యువనాయకుడు బండారు సంజీవ్ జన్మదిన శుభాకాంక్షలు**



కొత్తపేట, ఆగస్టు 20 పల్లె వెలుగు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కొత్తపేటలోని వి కె వి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు వికాసా ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలు ప్రముఖ కంపెనీలు హాజరై నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు, యువనాయకుడు బండారు సంజీవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులతో మాట్లాడి, అందుబాటులోకి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలకు తగిన ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో ఫాక్స్‌కాన్, ప్రీమియర్ ఎనర్జీ, అపోలో టైర్స్, టీవీఎస్ సుందరం ఫాస్టెనర్స్, టాటా ఏఐఏ, అవంతి సీ ఫుడ్స్, ఐసీఐసీఐ--ఎన్ఐఐటీ బ్యాంక్, ఎస్‌బీ మోటార్స్, అపోలో ఫార్మసీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్ తదితర ప్రముఖ సంస్థలు పాల్గొన్నాయి. పెద్ద సంఖ్యలో హాజరైన యువత ఇంటర్వ్యూలలో పాల్గొనగా, ఎంపికైన అభ్యర్థులకు సంస్థల ప్రతినిధుల సమక్షంలో కాల్ లెటర్లను అందజేశారు. అనంతరం యువనాయకుడు బండారు సంజీవ్ పుట్టినరోజును పురస్కరించుకుని కళాశాలలో ముందస్తు కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# దేవులపల్లి రామలింగానికి ఘన నివాళులు

## వెలుగు దినపత్రిక సంపాదకులు, సీనియర్ పాత్రికేయుడికి కన్నీటి వీడ్కోలు



కిర్లంపూడి, ఆగస్టు 20 (పల్లె వెలుగు ) వెలుగు దినపత్రిక సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి రామలింగం పార్థివ దేహానికి గురువారం పలువురు పాత్రికేయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా నివాళులర్పించారు. కిర్లంపూడి సమీపంలోని ఆయన స్వగ్రామం జగపతినగరంలోని స్వగృహం వద్ద పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు పుష్పాంజలి ఘటించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మండెల శ్రీరామమూర్తి, సీనియర్ పాత్రికేయులు పెద్దాడ నవీన్, టి శ్రీనివాస్, దర్భా శ్రీనివాస్, రాఘవరావు, జె రమేష్ రాజా, రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ఎం జితేంద్ర, పాత్రికేయులు గుత్తుల మురళీకృష్ణ, పెంకే శ్రీనివాస్, షేక్ యాకూబ్, ఎం జోషి, యార్లగడ్డ నరేష్, బి సంగీతరావు శ్రద్ధాంజలి అర్పించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతా బాల విజయసారథి, కార్యదర్శి గంద్రోతు గోపీ, కోశాధికారి పురుషోత్తం కుమార్, కార్యవర్గ సభ్యులు కొట్టే మధు, ఆర్ వి వి సత్యనారాయణ నివాళులర్పించారు. సీనియర్ పాత్రికేయులు శైలేంద్ర, స్వర్ణాంధ్ర సేవా సంస్థ వ్యవస్థాపకులు గుబ్బల రాంబాబు, జర్నలిస్టులు ఎన్ శ్రీనివాసు, వంశీ, చక్రి పార్థివ దేహాన్ని సందర్శించారు.

అనంతరం రామలింగం సోదరులు, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రెస్ క్లబ్ తరపున అవసరమైన సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. నాలుగు దశాబ్దాలపాటు తెలుగు పత్రికా రంగానికి రామలింగం అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. అనంతరం బంధువులు, మిత్రులు, పాత్రికేయుల సమక్షంలో అంత్యక్రియలు జరిగాయి

# సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ రైతుల సంఘం ఎన్నికల సందడి

**☛అధ్యక్ష పదవికి ఐదుగురు, 1,వ 11వ, వార్డులు ఏకగ్రీవం**

కడియం, ఆగస్టు 20 (పల్లె వెలుగు సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఘట్టం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. అధ్యక్ష పదవికి ఐదుగురు, 11 వార్డు సభ్యుల స్థానాలకు 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 1వ, 11వ వార్డుల్లో ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఆ రెండు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మొత్తం 1,997 మంది సభ్యులు ఓటు హక్కు కలిగి ఉన్న ఈ ఎన్నికలకు నర్సరీ రంగంలో ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది. అధ్యక్ష పదవికి కడియపులంక మాజీ ఉప సర్పంచ్ తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు (శ్రీను), ఈలి విశ్వనాథం, నర్సరీ సంఘం తాజా మాజీ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి




బొర్సు సుబ్బారాయుడు, రత్నం దొరబాబు పోటీ పడుతున్నారు. వార్డుల వారీగా చూస్తే.. 1వ వార్డులో కామిశెట్టి శ్రీనివాస్, 11వ వార్డులో అన్నందేవుల వెంకటేశ్వరరావు (బాబు) ఒక్కరే నామినేషన్లు దాఖలు చేయడంతో ఏకగ్రీవమయ్యారు. ఇతర వార్డుల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు: 2వ వార్డు: తోకల శ్రీనివాస్, ఉండమట్ల అర్జున్. 3వ వార్డు: ఆకుల కిషోర్, దూలం సత్యనారాయణ. 4వ వార్డు: పెద్దిరెడ్డి శేఖరరావు, గట్టా కృష్ణ భగవాన్. 5వ వార్డు: మల్లు శివనారాయణ, సానా పల్లపురాజు. 6వ వార్డు: డేగల రాము, గరగ నాగేశ్వరరావు. 7వ వార్డు: పుల్లా శ్రీను, మండెల కృష్ణ. 8వ వార్డు: బోడపాటి చంద్రశేఖర్, అడ్డగర్ల రమేష్, పంతం తమ్మాజీ. 9వ వార్డు: పాటంశెట్టి శ్రీనివాసు (వాసు), రత్నం శ్రీకృష్ణ. 10వ వార్డు: తాడాల సత్యనారాయణ, తాడాల వెంకట కృష్ణ, పాటంశెట్టి రవీంద్ర. నర్సరీ రైతుల సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి ప్రాతినిధ్యం వహించే నూతన కమిటీని ఎన్నుకునేందుకు 1,997 మంది ఓటర్లు సిద్ధమవుతుండటంతో ఫలితాలపై తీవ్ర ఆసక్తి నెలకొంది

# ప్రభుత్వ వైద్య కళాశాలలో దోమల నివారణపై అవగాహన సదస్సు

**☛కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఎస్. రాజు అధ్యక్షతన అవగాహన సదస్సు**

రాజమహేంద్రవరం, ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో మైక్రోబయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల ఆధ్వర్యంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఎస్. రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దోమలు పుట్టకుండా చూడటమే నియంత్రణకు ఉత్తమ మార్గమని తెలిపారు. రసాయనాల వినియోగం వల్ల దోమల్లో నిరోధకత పెరగడమే కాకుండా ప్రయోజనకరమైన కీటకాలు నశిస్తాయని, కాబట్టి పర్యావరణహిత పద్ధతులు పాటించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచి ప్రతి శుక్రవారం ఫ్రైడే - డ్రై డే పాటించాలని, దోమల నియంత్రణపై విద్యార్థులు వినూత్న పరిశోధనలు



చేయాలని పిలుపునిచ్చారు. సహజ నియంత్రణ పద్ధతులు, పౌరుల బాధ్యతలను మైక్రోబయాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. సుశీల కుమారి వివరించారు. ప్రజలందరూ సమిష్టి బాధ్యతతో దోమలపై దండయాత్ర కొనసాగించాలని కోరారు. కమ్యూనిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలలో వర్షపు నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సామాజిక శాస్త్రోపన్యాసకులు శ్రీ శ్రీనివాస మూర్తి దోమల నివారణపై అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కె. లావణ్య, డాక్టర్ సువర్ణ కళ, ఎల్.టి. కెజియా, బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోతి లత, డాక్టర్ అపర్ణ, ఫార్మకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ ఉమా, డాక్టర్ ఉదయ్ కుమార్, ఇతర విభాగాల అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా దుల్ల రామనాయుడు జన్మదిన వేడుకలు

గాజువాక/అగనంపూడి, ఆగస్ట్20 పల్లె వెలుగు జనసేన పార్టీ 85వ వార్డు సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ దుల్ల రామనాయుడు జన్మదిన వేడుకలు ఫార్మాసిటీ కాలనీలో స్థానికులు, ప్రజా నాయకులు, యువత, అభిమానుల సమక్షంలో అత్యంత ఘనంగా, కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల సందర్భంగా సామాజిక, సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. ఆగస్టు 15 పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు పంచకర్ల ప్రసాద్, దుల్ల రామనాయుడు తదితర నాయకుల చేతుల మీదుగా ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. అనంతరం 'అమ్మ బ్లడ్ డొనేషన్ క్యాంప్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దుల్ల రామనాయుడు మాట్లాడుతూ--- క్రీడల ద్వారా యువతలో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడమే తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, యువత ఉన్నతికి తన సొంత నిధులతో సైతం నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. 2007--2012 మధ్య కాలంలో 56వ వార్డు కార్పొరేటర్‌గా పనిచేసిన నాటి నుంచి నేటి వరకు ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానం, ఆదరణే తనకు కొండంత బలమని తెలిపారు. పదవులు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన జీవిత ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల ప్రసాద్, పైలా జగన్నాథరావు, మాధవ్ శెట్టి నీలాబాబు, ఇళ్లపు వరలక్ష్మి ప్రసాద్, కర్రి దశేంద్ర, ఇందుల వెంకట్రావు, జెర్రిపోతుల అప్పారావు, మేడిశెట్టి విజయ్, కొలిపాక అప్పారావు, గంతకూరు అప్పారావు,ఎస్. సుబ్రహ్మణ్యం,మజ్జి శ్రీనివాస్,కరణం శ్రీనివాస్, దుల్ల



చెల్లారావు, బి. అప్పారావు, ఎం. వెంకటరమణ, బండారు చందు తదితరులు పాల్గొని రామనాయుడిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం ! డాక్టర్ రోజా ... ప్రపంచ దోమల దినోత్సవం

కాట్రేనికోన,ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతి ఒక్కరూ



తమ నివాస పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే దోమల ద్వారా సంభవించే ప్రమాదకర వ్యాధులను అరికట్ట వచ్చని పల్లంకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రోజా స్పష్టం చేశారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు దోమల నివారణ, సీజనల్ వ్యాధులపై సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి, దోమల వ్యాప్తిని అరికట్టే పద్ధతులపై ప్రజలకు దిశానిర్దేశం చేశారు. ఇళ్ల పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి బోండాలు, పూలకుండీలు, ప్లాస్టిక్ వ్యర్థాలలో నీరు చేరకుండా చూసుకోవాలి.వారానికి ఒకరోజు (శుక్రవారం లేదా ఆదివారం) 'డ్రై డే'గా పాటించి, ఇళ్లలోని వాటర్ ట్యాంకులు, డ్రమ్ములు, కూలర్లను పూర్తిగా ఖాళీ చేసి శుభ్రపరచాలి. దోమకాటు కు గురికాకుండా దోమతెరలు, మస్కిటో రిపెల్లెంట్లు వాడటంతో పాటు శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలి.

డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా వంటి లక్షణాలు (తీవ్ర జ్వరం, ఒంటి నొప్పులు, కీళ్ల నొప్పులు) కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి. పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష అని, దోమల నియంత్రణకు ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని డాక్టర్ రోజా మరియు వైద్య బృందం కోరింది. ఈ కార్యక్రమంలో స్థానిక యూనిట్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ ధనలక్ష్మి ప్రసన్న



కడియం/వీరవరం, ఆగస్టు 20 పల్లె వెలుగు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కడియం ఎస్ ఐ ధనలక్ష్మి ప్రసన్న తెలిపారు. కడియం మండలం వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌత్ జోన్ ఈగల్ బృందం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ధనలక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ సైబర్ నేరాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళలు మరియు బాలికల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించే విధానాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడియం ఎస్ ఐ ధనలక్ష్మి ప్రసన్నతో పాటు సౌత్ జోన్ ఈగల్ బృందానికి చెందిన ఎస్ ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకటరావు, పోలీస్ కానిస్టేబుల్ రామ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఎయిడ్స్ విస్తృత ప్రచార కార్యక్రమం




తాళ్లరేవు, ఆగస్టు 20 పల్లె వెలుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవులో బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన విస్తృత ప్రచార కార్యక్రమం 2026ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో సాధికారత కలిగిన యువత, బలోపేతమైన సమాజాలు, ఎయిడ్స్ రహిత భవిష్యత్తు అనే అంశాలపై నినాదాలు చేస్తూ స్థానిక ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం హెచ్ఐవీపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయడంతో పాటు, క్యూఆర్ కోడ్ ద్వారా హెచ్ఐవీ స్థాయిని తెలుసుకునే సర్వేను స్థానికులతో చేయించారు. ఈ కార్యక్రమంలో బీమాబాయి మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన, సంస్థ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమాజంలో ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచి, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు

## ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడిగా బొమ్మిడి బాలసుబ్రమణ్యం

తాళ్లరేవు, ఆగస్టు 20 పల్లె వెలుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్లరేవు మండల ప్రైవేట్ పాఠశాలల సంఘం నూతన అధ్యక్షుడిగా నలంద పాఠశాల కరస్పాండెంట్ బొమ్మిడి బాలసుబ్రమణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాళ్లరేవులో



నిర్వహించిన ప్రైవేటు పాఠశాలల సంఘం ప్రతినిధుల సమావేశం అనంతరం ఈ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న పాత కార్యవర్గం కాలపరిమితి ముగియడంతో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో సంఘం గౌరవ అధ్యక్షుడిగా పి మల్లవరంలోని శ్రీ వాణి విద్యాలయ కరస్పాండెంట్ ధూళిపూడి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కోరంగి గ్రామంలోని కోరంగి పాఠశాల కరస్పాండెంట్ దున్నా శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్లకు, సిబ్బందికి శిక్షణ

యానాం, ఆగస్టు 20 పల్లె వెలుగు పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనల ప్రకారం



నిర్వహించేందుకు ఇన్విజిలేటర్లు, సహాయక సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో పరీక్షల సమయంలో సిబ్బంది పాటించాల్సిన నియమాలు, బాధ్యతలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు, సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని, పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లు మరియు సహాయక సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు

## పైన గ్రామం లో గ్రామసభ ! ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై విస్తృత చర్చ

పెదపూడి/పైన,ఆగస్ట్ 20పల్లె వెలుగు (ప్రతినిధి పల్లపాటి శిరీష్ కుమార్): పెదపూడి మండలం పైన గ్రామంలో గ్రామసభ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల క్షేత్రస్థాయి అమలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సమావేశంలో మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) సీతాపతిరావు, డిప్యూటీ ఎమ్మార్వో గోవింద్, వ్యవసాయ శాఖ అధికారి (ఏఓ), గృహనిర్మాణ శాఖ ఏఈ, వెలుగు ఏపీఎం కుమారి, సంపర పీహెచ్ మురళి, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు, మాజీ సర్పంచ్ మట్టపర్తి వీరభద్రరావు, రాయుడు శ్రీనివాస్, చింతపల్లి ఎంపీటీసీ సుందరపల్లి సుధాకర్ తదితర ముఖ్య నాయకులు, గ్రామస్థులు హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com